దుబాయ్ లో ఉంటున్న బాలరాజు గౌడ్ ఔదార్యం

- నిరుపేద డిగ్రీ విద్యార్థికి 10 వేల ఆర్థిక సహాయం
- విద్యార్థినికి అందించిన సర్పంచ్ రమేష్ గౌడ్

దశ, ఎల్లారెడ్డిపేట : నిరుపేద రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన పెద్దూరి శ్రావణి నిరుపేద కుటుంబం కావడంతో డిగ్రీ చదువు ఫీజుల నిమిత్తం దుబాయ్ లో ఉంటున్న బాలరాజ్ గౌడ్ పదివేల రూపాయలు పంపించగా మిత్రుడైన గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో శ్రావణి కి గురువారం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పొన్నాల మనమ్మ, వార్డు సభ్యులు గాంతుల సత్తయ్య,గొర్రె మల్లేశం, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అందే సురేష్, నాయకులు తీగల ప్రకాష్ గౌడ్, ఎండి జబ్బార్, కొండ ఆంజనేయులు గౌడ్,పాటి దేవయ్య,కొండ దాస్, అందే బాలయ్య,పెద్దూరి అజయ్, పొన్నాల వెంకటేష్,కొండ సాయి, మౌనిక,కావ్య, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట ఈవో వెంకట్రావు రాజీనామా

దశ, యాదగిరిగుట్ట: శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ఈవో వ్యక్తిగత, ఆరోగ్య కారణాలతో తన పదవికి రాజీనామా చేసినట్లు యాదగిరిగుట్ట ఆలయ ఈవో వెంకట్రావు తెలిపారు. విధుల్లో కొనసాగలేనన్న తన అభ్యర్థనకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. త్వరలోనే ఆలయానికి నూతన ఈవో రానున్నారని వెల్లడించారు. తన పదవీ కాలంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.

ఎస్.జి.ఎఫ్ ఉమెన్స్ గిల్డ్ ఆధ్వర్యంలో అన్నదానం

దశ, భద్రాద్రి కొత్తగూడెం: ఆకలితో ఉన్న వారి ఆకలి తీర్చడమే పరమావదిగా ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్(ఎస్ జీ ఎఫ్) జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఎస్. జీ. ఎఫ్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉమెన్స్ గిల్డ్ ఆధ్వర్యంలో గురువారం పంచల నాగభూషణం, నాగమణి దంపతుల కుమారుడు కరుణ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కొత్తగూడెం రైల్వే స్టేషన్, ఆర్ టీసి బస్టాండ్, పోస్ట్ ఆఫీస్ సెంటర్ ల లో దిక్కుమొక్కు లేని వారికి బిచ్చగాళ్లకు అన్నదానం నిర్వహించారు. ఎస్. జి.ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లోగాని శ్రీనివాస్ సారధ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్ జీ ఎఫ్ ఉమెన్స్ గిల్డ్ ప్రతినిధులు లోగాని జ్యోతిరాణి, చుంచు అంజలి, ఎస్ జీ ఎఫ్ సభ్యుడు సిహెచ్.శ్రీనివాసరావు, దాతలు పంచల నాగభూషణం, నాగమణి, అమృత రావు, పాల్, కవిత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి సంఘం నూతన కార్య వర్గం ఎన్నిక

దశ, ఎల్లారెడ్డిపేట : రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి శ్రీ వేణుగోపాలస్వామి రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గుర్రాల సత్తిరెడ్డి, ఉపాధ్యక్షులు గా ముచ్చ రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గుర్రాల చంద్రమోహన్ రెడ్డి, క్యాషియర్ గా నర్ర మల్లారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా మర్రి శ్రీనివాస్ రెడ్డి, గుర్రాల సత్తిరెడ్డి, వంగల బలరాం రెడ్డి, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, బైరి గోపాల్ రెడ్డి, వంగల రవీందర్ రెడ్డి, లాగల శంకర్ రెడ్డి, గోగురి నారాయణరెడ్డి,లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు గుర్రాల సత్యరెడ్డి మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గోగురి శ్రీనివాస్ రెడ్డి, గుర్రాల రాజిరెడ్డి, మర్రి శ్రీనివాస్ రెడ్డి,మర్రి నారాయణ రెడ్డి, మర్రి వెంకటరెడ్డి,చాతని రాంరెడ్డి, రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలి

- కంపెనీ అభివృద్ధికి తోడ్పడాలి
- ఉద్యోగులకు కార్మికులకు సింగరేణి డైరెక్టర్లు విజ్ఞప్తి

దశ, భద్రాద్రి కొత్తగూడెం: బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడంతో పాటు కంపెనీ అభివృద్ధికి తోడ్పడాలని సింగరేణి ఉద్యోగులకు కార్మికులకు సింగరేణి డైరెక్టర్లు ఎల్. వి.సూర్యనారాయణ,కే.వెంకటేశ్వర్లువిజ్ఞప్తిచేశారు.గురువారం సింగరేణి ప్రధాన కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా కార్పొరేట్ పరిధి లోని అధికారులకు, ఉద్యోగులకు, కుటుంబ సభ్యులకు, సెక్యూరిటీ డిపార్ట్మెంట్, యూనియన్ నాయకులకు కాంట్రాక్టు కార్మికులకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. 202526 ఆర్థిక సంవత్సరములో కంపనీకి నిర్దేశించిన 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకొని ఇప్పటివరకు 43 మిలియన్ టన్నులు మాత్రమే ఉత్పత్తి జరిగిందన్నారు. జిఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జివి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో గుర్తింపు సంఘం (ఏఐటియూసి)బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టియూసి) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, సిఎంఓఏఐ ప్రెసిడెంట్ టి.లక్ష్మీ పతి గౌడ్, కార్పోరేట్ లోని వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు అధికారులు ఉద్యోగులు మహిళా ఉద్యోగులు సెక్యూరిటీ సిబ్బంది కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

హామీల అమల కోసం కసరత్తు

- ప్రజల ఆదరాభిమానాలు చూరగొనాలన్నా, దూరమవ్వాలన్నా 2026 కీలకం

దశ, హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లవుతుంది. అయితే ఇచ్చిన హామీలు ఎంత మేరకు అమలు చేసిందన్న దానిపై కేవలం ఉప ఎన్నికల ఫలితాల ఆధారంగా చూడలేం. ప్రజల్లో నెలకొన్న అసంతృప్తి సాధారణ ఎన్నికల సమయానికి బయటపడుతుంది. రెండేళ్లలో సిక్స్ గ్యారంటీలను అమలు చేశామని చెప్పుకుంటున్నా ప్రజల్లో మాత్రం పెద్దగా అనుకూలత ప్రభుత్వం పట్ల లేకపోవడం విశేషం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదే పదే కాంగ్రెస్ మరో పదేళ్ల పాటు అధికారంలో ఉంటుందని చెబుతున్నారు. తానే ముఖ్యమంత్రిని అని కూడా ప్రకటించుకున్నారు. కానీ 1995 నుంచి నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ, 2014 తర్వాత విభజన జరిగిన తెలంగాణలోనూ రెండుసార్లు ఒకే ప్రభుత్వం ఏర్పాటైంది. కానీ ప్రజలు ఆ ప్రాతిపదికగా ఓటు వేస్తారనుకోవడం మాత్రం అనుకోవడం ఖచ్చితంగా అత్యాశే అవుతుంది. ఏం చేసినా రేపటి నుంచి రెండేళ్లు మాత్రమే రేవంత్ సర్కార్ కు సమయం ఉంది. ప్రజల ఆదరాభిమానాలు చూరగొనాలన్నా, వారికి దూరమవ్వాలన్నా ఈ 2026 మాత్రం కీలకం అని చెప్పాలి. ఇప్పటి వరకూ అయితే పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ రేవంత్ రెడ్డి నాయకత్వం పట్ల పెద్దగా వ్యతిరేకత లేదు. లోపల ఉన్న ప్పటికీ నేతలు బయటపడటం లేదు. అయితే 2026 పార్టీ పరంగా కూడా రేవంత్ రెడ్డి కొన్ని ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశాలున్నాయన్న అంచనాలు వినిపిస్తున్నాయి.మరొకవైపు సంక్షేమ పథకాలను వివిధ కారణాలతో అందరికీ అందించలేకపోతున్నారు. గతంలో మాదిరిగా అవినీతి ఆరోపణలు పెద్దగా వినిపించకపోయినప్పటికీ పాలనలో అసంతృప్తి మాత్రం స్పష్టంగా కనపడుతుందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. మరొకవైపు సెంటిమెంట్ తో ప్రత్యర్థులు ఎన్నికల బరిలోకి దిగే అవకాశముంది.

ఆరోగ్య కేంద్ర కార్యాలయం లో వైద్య , ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖల విభాగాధిపతులు ఏర్పాటు

- తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

దశ సంగారెడ్డి: రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ దామోదర్ రాజనర్సింహ గారు హైదరాబాద్ లోని రాజీవ్ ఆరోగ్య శ్రీ కేంద్ర కార్యాలయం లో వైద్య , ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖల విభాగాధిపతులు ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ ప్రభుత్వ కార్యదర్శిణి డా . క్రిస్టినా జడ్ చోంగ్తూ , కాళోజి నారాయణ రావు హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా . రమేష్ రెడ్డి , టీజీఎంసీడీసీ ఎండ్ ఫణిందర్ రెడ్డి, ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ సంగీత సత్యనారాయణ , ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సీఈఓ ఉదయ్ కుమార్ , DME డా . నరేంద్ర కుమార్ , డైరెక్టర్ అఫ్ హెల్త్ డా. రవీందర్ నాయక్ , టీవీవీపీ కమిషనర్ డా . అజయ్ కుమార్ , నిమ్స్ డైరెక్టర్ డా . బీరప్ప , అదనపు DME డా . వాణి , మహేశ్వరం సూపరింటెండెంట్ డా . నాగేంద్ర కుమార్ , ఐపీఎం డైరెక్టర్ శివలీల , సిద్ధిపేట మెడికల్ కాలేజీ డైరెక్టర్ విమల థామస్ లు పాల్గొన్నారు .

రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

- రోడ్డు భద్రతపై విస్తృత ప్రచారం చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్

దశ, భద్రాద్రి కొత్తగూడెం: రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అందుకు రోడ్డు భద్రతపై విస్తృత ప్రచారం చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన రోడ్డు భద్రతకు సంబంధించిన పోస్టర్లు, ఫ్లెక్సీలను జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ గురువారం ఐడీఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాల్సిన అవసరం ఉందన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను కట్టుబాటుగా పాటించాలని ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని వాహనాల్లో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీట్‌బెల్ట్ వినియోగించాలని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదనే అంశంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రధాన కూడళ్లలో రోడ్డు భద్రతా సందేశాలతో కూడిన బ్యానర్లు పోస్టర్లు ఫ్లెక్సీలను ప్రదర్శిస్తూ సమర్థవంతమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, జిల్లా ఆర్టిఏ అధికారి జోషి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు మనోహర్, వెంకట పుల్లయ్య, రవాణా శాఖకు చెందిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ని వారి నివాసంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బి ఆర్ ఎస్ వై ప్రధాన కార్యదర్శి, వార్డ్ సభ్యులు మొగుళ్ళ జీవన్ కుమార్ రెడ్డి తదితరులు

-(దశ, అబ్దుల్లాపూర్ మెట్)

అన్న తమ్ముళ్ల కలిసుందాం... గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం

- గ్రామ సర్పంచ్ తిమ్మిగారి సుధాకర్

దశ టేక్మాల్: టేక్మాల్ గ్రామంలోని బేతల్ గ్రేస్ చర్చ్ అఫ్ గాడ్ మినిస్ట్రీస్ లొ గురువారం నూతన సంవత్సర వేడుకలు పాస్టర్ పద్మారావ్ నిర్వహించారు. ఈ కార్యక్రమం లొ గ్రామ సర్పంచ్ తిమ్మిగారి సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామంలొ ప్రజలు కుల మతాలకు అతీతంగా, శాంతి బాధ్యతలను పరిరక్షిస్తూ జీవించాలని అన్నారు. అలాగే ప్రజలు వ్యక్తిగత ఆడంబరాలకు, జీవన విధానాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రజలు కలిసి మెలిసి జీవించడంలోనే సుఖ సంతోషాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మ రమేష్, గ్రామ ఉప సర్పంచ్ శంకయ్య, రజక సంఘం అధ్యక్షులు చాకలి యాదయ్య,ఆకుల పల్లి పాపయ్య, ఎర్రోళ్ల రమేష్,మంగలి వేణుగోపాల్, కుమ్మరి ధనజయ్య, కేషిరెడ్డి, సాయి శేషు గౌడ్, కాంతం, ఎర్రోళ్ల శేషు, శివ, బొబ్బిడి రాములు, అత్కూరి దనంజయ, లక్ష్మయ్య, భూమయ్య, దేవేందర్, ఈర్నాల సాయిబాబా, పడమటి రాములు, సంఘనోళ్ల పోచయ్య, భోగం బాలకృష్ణ, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

శిక్షణ తీసుకోండి.. ఆర్థికంగా ఎదగండి

దశ, భద్రాద్రి కొత్తగూడెం: వ్యాపార రంగంలో మహిళలు శిక్షణ తీసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షురాలు జి.మధురవాణి అన్నారు. సింగరేణి కొత్తగూడెం సి.ఈ.ఆర్ క్లబ్ లో గత నెల 24 తేదీన ప్రారంభమైన జ్యూట్ బ్యాగ్ మేకింగ్ కోర్స్ శిబిరాన్ని గురువారం ఏరియా సేవా అధ్యక్షురాలు మధురవాణి సందర్శించి వారు నేర్చుకుంటున్న జ్యూట్ బ్యాగ్ తయారీ కోర్స్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జ్యూట్ బ్యాక్ తయారీని శ్రద్ధతో క్రమశిక్షణతో తగిన సమయాలలో నేర్చుకోవాలని కుటుంబాలను ఆర్థికంగా మెరుగుపరుచుకోవాలన్నారు. ప్రస్తుతం కాలంలో ప్లాస్టిక్ ప్లాస్టిక్ వాడకం వలన పర్యావరణ కాలుష్యం అవుతున్నదని కేంద్ర ప్రభుత్వం ఈ జ్యూట్ బ్యాగ్ తయారీ కార్యక్రమాలను నిరుద్యోగ మహిళలకు నేర్పించి వారికి స్వయం లబ్ధిని చేకూరేలా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేలా ఈ కార్యక్రమాలను చేపట్టారని ఈ అవకాశాన్ని నిరుద్యోగ మహిళలు సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు. అనంతరం వారు సి.ఈ.ఆర్ క్లబ్ నందు జ్యూట్ బ్యాగ్ తయారీ నేర్చుకుంటున్న సేవా సభ్యులతో నూతన సంవత్సర సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా సేవాధ్యక్షురాలు జి.మధురవాణితో పాటు సేవా సెక్రెటరీ వై.అనిత, లేడీస్ క్లబ్ సెక్రటరీ సునీత మురళి, ఎజిఎం(పర్సనల్) జి.వి. మోహన్ రావు, జ్యూట్ బ్యాగ్ తయారీ నేర్పిస్తున్న టీచర్ పద్మావతి, సేవ కోఆర్డినేటర్ సిహెచ్ సాగర్ సేవా సభ్యులు పాల్గొన్నారు.

Printed and Published by B. Kalpana on behalf of Kalpana Publications.
Printed & Published at Flat No. 101, Sri Heights Apartment, Shilpi Colony, Pasumamula Road, Pedda Amberpet, Rangareddy- 50105. Editor: B. KALPANA, RNI Reg No. TGTEL/25/A4195.